అన్నే నరసింహారావుకు ఘననివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : పెదవడ్లపూడిలో సీపీఐ సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, మాజీ పంచాయతీ వార్డు మెంబర్ అన్నే నరసింహారావు సంస్మరణ కార్యక్రమాన్ని పెద్దవడ్లపూడిలోని వై గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైతు సంఘం, జై ఆంధ్ర ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారని గుర్తుచేశారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, జవ్వాది సాంబశివరావు, పంతగాని మరియదాసు, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, సుంకర వెంకటనారాయణ, భావన లక్ష్మీనారాయణ, సైకం శివయ్య, యేళ్ళ సాంబశివరావు, రాజారావు, నాగళ్ళ వెంకట్రావు, శివయ్య, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

శాంతమూర్తికి 'నాటా' ఆహ్వానం

విశాలాంధ్ర-గుంటూరు : నాటా(నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్) ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేది నుంచి జులై 2వ తేది వరకు డల్లాస్‌లో జరిగే తెలుగు సభలకు తనకు ఆహ్వానం అందినట్లు వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం, అవర్ స్టేట్ అవర్ లీడర్ వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అమెరికా, కెనడాలోని తెలుగు ప్రజల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చిందంతో పాటు సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ప్రపంచ దేశాలలోని తెలుగు ప్రజాప్రతినిధులు, సభ్యులు హాజరయ్యే ఈ సభలకు తనకు ఆహ్వానం అందడం సంతోషంగా ఉందని అన్నారు. తనతో పాటు తెలంగాణకు చెందిన తమ సంస్థ సభ్యులు సోలార్ సైంటిస్ట్ జయప్రకాశ్ బాబుకు కూడా ఆహ్వానం అందినట్లు తెలిపారు.

వేమారెడ్డికి సీపీఐ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-తాడేపల్లి : వైసీపీ ఎంటీఎంసీ నగర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డిని ఆదివారం సీపీఐ సీనియర్ నాయకులు మానికొండ దాంగే, తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, మునగాల రామారావు పరామర్శించారు. గత వారం నుంచి కాలి నొప్పితో బాధపడుతున్న వేమారెడ్డిని సీపీఐ నాయకులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-తాడేపల్లి : మానవ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి మహానాడు శ్రీ ప్రతిభా స్కూల్లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని మానవ సేవా సంస్థ అధ్యక్షులు వంగర సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వంగర సురేష్ ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం పేదలకు ఒక వరం లాంటిదని అన్నారు. మానవ సేవా సంస్థ అధ్యక్షులు వంగర సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో 1600 మందికి ఉచి తంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలి పారు. షుగరు, బీపీ, థైరాయిడ్, ఈసీజీ, 2డి ఎకో, పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందని అన్నారు. 18 మందికి కంటి ఆపరేషన్ చేయి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వేణుగోపాల్ రెడ్డి, ప్రసాద్, హరీష్, మహేష్, రాకేష్, శ్వేత, ఆనంద్, నవీన్, రోజా, రవిబాబు, సుస్మిత, హరిత, వంశి, శిగిరి ప్రభాకర్, లాశ్యాం, వైసీపీ తాడేపల్లి పట్టణ కన్వీనర్ బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు, నరసింహారావు, సంస్థ సభ్యులు ఆదినారాయణ, రమేష్, రవి, శ్రీనివాస్, సుధాకర్, ప్రసాద్, నందగోవర్ధన్, ఏసురెడ్డి, వెంకట్రావు, మహేంద్ర, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు సచివాలయాల వద్ద ధర్నా

విశాలాంధ్ర-తాడేపల్లి : పట్టణంలోని సుందరయ్య నగర్, కృష్ణవేణి నగర్, నులకపేట ఫారెస్ట్ ప్రాంత వాసులకు ఉన్న చోటనే ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 26న ఉదయం 10 గంటలకు సుందరయ్య నగర్ సచివాలయాల వద్ద, ప్రకాష్ నగర్ తెల్ల క్వారీ సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సీపీఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర-తాడికొండ : కంతేరు దళితులపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసిన సంఘటనపై మంగళగిరి డీఎస్పీ జె.రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం కంతేరు గ్రామంలో ఈ నెల 22న గ్రామ దళితులపై దాడి జరిగిందని, దాడికి పాల్పడిన కంతేరు గ్రామానికి చెందిన కళ్ళం మనోహర్ రెడ్డి, నంబూరు గ్రామానికి చెందిన జొన్నల సందీప్ రెడ్డి, అన్నపరెడ్డి సాయి కృష్ణారెడ్డి, భీమవరపు మణిదీప్ రెడ్డి, కరాటి నాగేంద్రబాబు, ధనికొండ నరసింహారావులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు.

ఈద్గాలో పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-పొన్నూరు : ఈ నెల 29 బక్రీద్ పండుగ సందర్భంగా పొన్నూరు పట్టణంలోని ఇటికింపాడు రోడ్‌లోని ఈద్గాలో పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బంది చేపట్టారు. బక్రీద్ పురస్కరించుకొని ముస్లిం మత పెద్దలు పలు మసీదులు, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని వినతి మేరకు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ఆదివారం ప్రారంభించారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు ఆదివారం 108 సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ, రోటరీ ఇంటర్నేషనల్ సహకారంలో 3150, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వారి సౌజన్యంతో గుంటూరులో 2700 సైకిళ్ళను ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలలో చదివే విదార్థినులకు పంపిణీ చేశామని, ఇందులో భాగంగా తెనాలి రోటరీ క్లబ్ వారు అందించిన కంట్రిబ్యూషన్‌గా అందించిన 2 లక్షల 16 వేల రూపాయల సహకారంతో 6 లక్షల 48 వేల రూపాయల విలువ గల 108 సైకిళ్ళను తెనాలి పట్టణంలోని మున్సిపల్ స్కూళ్ళలో, పరిసర గ్రామాలైన కఠెవరం, బుర్రిపాలెం, ఈమని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు సైకిళ్ళను పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జి.వి.నారాయణ, గుమ్మడి ప్రసాద్, ఈదర శ్రీనివాస్, నల్లూరి వెంకటేశ్వరరావు, కాకుమాను ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలి: జనసేన

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి- తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని జనసేన పార్టీ మంగళగిరి ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎంటీఎంసీ పరిధిలో ఉన్న వార్డు కమిటీల ఏర్పాటు మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో కోర్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి 175 స్థానాల్లో 175 గెలుస్తామని ప్రచారం చేస్తున్నారే కానీ మంగళగిరి, తాడేపల్లి కలిపి మున్సిపల్ కార్పొరేషన్‌గా అయ్యి దాదాపు 4 సంవత్సరాలు అయినా ఇప్పటివరకు ఈ వైసీపీ ప్రభుత్వం కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించడం లేద న్నారు. జనసేన పార్టీ తరపు నుంచి మంగళగిరి నియో జకవర్గంలో కార్పొరేషన్ ఎన్నికలకు మేము సిద్ధంగా ఉన్నామని, వైసీపీ ప్రభుత్వానికి 175 స్థానాల్లో గెలిచే సత్తా ఉంటే మంగళగిరి నియోజకవర్గంలో కార్పొరేషన్ ఎన్నికలు జరిపించండని అన్నారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ చాలా బలంగా ఉందని రాబోయే ఎన్నికల్లో మంగళగిరిలో జనసేన పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు. నేడు ఆంధ్ర రాష్ట్రంలో అధిక కరెంటు బిల్లులు వసూలు, చెత్త పన్ను వసూలు చేస్తూ సంక్షేమం అభివృద్ధి లేని పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తున్నారని, గంజాయి ప్రదేశ్‌గా మార్చే స్థితికి ఈ వైసీపీ తీసుకువెళ్ళుతుందని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు మారాలంటే జగనన్న పోవాలి పవన్ అన్న రావాలి అన్నారు. ఈ సమావేశంలో బేతపూడి విజయ్ శేఖర్, చవ్వాకుల కోటేష్ బాబు, పర్వతం మధు, రావిరమా, బడే కోమలి, దాసరి శివ నాగేంద్రం, వాసా శ్రీనివాసరావు, సామల నాగేశ్వరరావు, తిరుమలశెట్టి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ముగిసిన ఎన్‌సీసీ క్యాంపు

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఐదు రాష్ట్రాల నుంచి ఏక్ భారత్.. శ్రేష్ట భారత్ ఎన్‌సీసీ శిబిరం నిర్వహణలో భాగంగా 600 మంది ఎన్‌సీసీ క్యాడెట్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌ల నుంచి హాజరైన ఎన్‌సీసీ విద్యార్థులకు 12 రోజుల పాటు సాంస్కృతిక శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. గుంటూరు ఎన్‌సీసీ గ్రూప్, క్యాంపు కమాండర్ కల్నల్ ఎస్ఎమ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏక్ భారత్.. శ్రేష్ట భారత్‌లో భాగంగా నిర్వహించిన శిక్షణా శిబిరంలో విద్యార్థులు వారి రాష్ట్రాలకు చెందిన సంస్కృతి, సంప్రదాయాలను ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు వివిధ ప్రదర్శనల ద్వారా తెలియజేయడమే ఈ క్యాంపు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 12 రోజుల క్యాంపులో భాగంగా విద్యార్థులతో కొండవీడు కోటకు వెళ్లి ట్రెజర్ హంట్ కండక్ట్ చేశామన్నారు. విజయవాడ కనక దుర్గమ్మ గుడి, ఉండవల్లి గుహలు, అమరావతి బుద్ధ విగ్రహం, మ్యూజియం, సూర్యలంక ఏయిర్ ఫోర్స్ స్టేషన్‌లను సందర్శించామన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ ఎన్‌సీసీ వలన విద్యార్థులకు క్రమశిక్షణ, సమయపాలన, సానుకూల దృక్పథం, సమాజంలో ఇతరులతో ఎలా మెలగాలో నేర్చుకుంటారని తెలియజేసారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ ఎన్‌సీసీ వలన క్రమశిక్షణతో పాటు, కలిసి మెలిసి ఉండటం, ప్రజలకు సామాజిక సేవ చేసే అవకాశం దొరుకుతుందని అన్నారు. శిక్షణా శిబిరాన్ని పురస్కరించుకుని గ్రూప్ సాంగ్స్, డిబేట్స్, గ్రూప్ డాన్స్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, టగ్ ఆఫ్ వార్, ఎన్‌సీసీ సాంగ్ కాంపిటీషన్‌లో నిర్వహించిన పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు మెడల్స్‌తో పాటు ప్రశంసా పత్రాలను అందజేసారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, గుంటూరులోని 25ఏ బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ సీఎస్ సిద్ధు, ఆయా విభాగాల డీన్లు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

సైడ్ ఎఫెక్ట్స్ లేని శారీరక చికిత్స ఫిజియోథెరపీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానసికంగా, శారీరకంగా కృంగిపోయే పేషంట్ల వికాసానికి సంజీవిని వలె స్వాంతాన చేకూర్చే ఫిజియోథెరపి ఏవిధమైన సైడ్ ఎఫెక్ట్స్ లేని శారీరక వైద్యమని సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఎం.లక్ష్మీ లావణ్య అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఫిజియోథెరపీ-దంత సమస్యలపై ఆరోగ్య సభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ లావణ్య మాట్లాడుతూ ఎలాంటి మందుల ప్రమేయం లేని చికిత్స ఫిజియోథెరపీ అని అన్నారు. శారీరకంగా వచ్చే నొప్పిని నివారించటానికి ఎక్సర్ సైజుల ద్వారా ఈ వైద్య విధానంలో చికిత్స చేయబడుతుందన్నారు. వివిధ రకాల శస్త్ర చికిత్స అనంతరం పేషంట్ల జీవన విధానం మెరుగుపర్చటంలో ఫిజియోథెరపీ ముఖ్య పాత్ర వహిస్తుందని చెప్పారు. ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ టి.హర్షవర్ధనరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దంతాల ప్రాముఖ్యత-చికిత్సల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దంతాలు దెబ్బతినటానికి దంతక్షయం, చిగుళ్ళ సమస్యలే ముఖ్య కారణాలని పేర్కొన్నారు. గట్టి పళ్ళు ఉన్నవారికి ఏదైనా పన్ను దెబ్బతింటే ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చవచ్చని, పెద్దవారికి అయితే వారి పళ్ళ గట్టితనాన్ని బట్టి ఇంప్లాంట్ టెక్నాలజీ ద్వారా ఎముకల ఆధారంగా పళ్ళను అమర్చనున్నట్లు తెలిపారు. ఈ ఆరోగ్య సభలో శివరామిరెడ్డి, ఇందుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లి : రైతాంగ సమస్యల పరిష్కారానికై జూన్ 30వ తేదీన ధర్నా చౌక్ విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద జరుగు మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. హరిబాబు కోరారు.
ఆదివారం సాయంత్రం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో కౌలు రైతుల విస్తృత సమావేశం రైతు సంఘం నాయకులు అమ్మిశెట్టి రంగారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జొన్న శివ శంకరరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, అమ్మిశెట్టి సుబ్బారావు, బొడ్డు ప్రసాదరావు, పులిగడ్డ సుబ్బారావు, అమ్మిశెట్టి నాగేశ్వరరావు, జవ్వాజి సత్యనారాయణ, ఎస్.రవి కిషోర్, అమ్మిశెట్టి ఆదయ్య, మహిళా సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కొండపల్లి యశోద తదితరులు పాల్గొన్నారు.

ఏఈఎల్‌సీ పాస్టర్‌పై దాడి

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని అంబేద్కర్ కాలనీ ఏఈఎల్‌సీ చర్చిలో ఆదివారం రెవరెండ్ పాస్టర్ వెంకటరత్నంపై దాడి జరిగింది. వివరా ల్లోకి వెళితే 2020-25 ఆంధ్ర లూథరన్ ఇవాం జెలికల్ చర్చ్ తూర్పు గుంటూరు అధ్యక్షుడు కన పర్తి ఆశీర్వాదం ఉత్తర్వుల మేరకు రెవరెండ్ పాస్టర్ ఎన్.వెంకటరత్నంను పొన్నూరు మండలం మాచ వరం గ్రామం నుంచి అంబేద్కర్ కాలనీకి బదిలీ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో రెవరెండ్ పాస్టర్ వెంకటరత్నం ఆదివారం విధులు నిర్వర్తించేందుకు చర్చిలోకి వెళ్ళగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పాస్టర్ టైటాస్ దేవకుమార్ పాస్టర్ మిక్కిలి పాల్ ప్రసాద్ కొందరు అనుచరులతో కలిసి పాస్టర్ వెంకటరత్నం అతని భార్యపై ముక్కుమ్మడిగా దాడి చేసి బయటకు గెంటివేశారు. అనంతరం పాస్టర్ వెంకటరత్నం తన భార్యతో కలిసి ఏఈఎల్‌సీ అధ్యక్షుడు కనపర్తి ఆశీర్వాదానికి ఫిర్యాదు చేశారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అధ్యక్షుడు ఆశీర్వాదం హామీ ఇచ్చారు. ఏఈఎల్‌సీ చర్చి అంతర్గత గొడవలు పెట్రేగిపోతున్న నేపథ్యంలో పొన్నూరు అర్బన్ పోలీసులు సమాచారం అందుకొని అంబేద్కర్ కాలనీలోని చర్చి వద్దకు వచ్చి పరిస్థితులను శాంతియుతపరిచారు. ఎటువంటి ఘర్షణలు జరగకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. గతంలో కూడా పాత పొన్నూరు ఏఈఎల్‌సీ చర్చి పాస్టర్ల బదిలీ విషయమై పెద్దఎత్తున ఘర్షణలు జరిగి వారాలు తరబడి పోలీస్ పికెటింగ్ ఏర్పాటుచేసిన సంఘటనలు విదితమే.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అగ్రత డెంటల్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ తిలక్ శ్రావణ్ కోరారు. స్వర్ణముఖి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోస్టల్ కేర్ హాస్పిటల్ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో భాగంగా ఆదివారం ఉదయం స్థానిక మల్లిఖార్జునపేట శివాలయం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, దంత పరీక్షలు, కంటికి సంబందించిన పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ క్యాంప్‌కు వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్న పేషంట్లకు అతి తక్కువ ధరకు కళ్ళజోళ్ళ ఫ్రేమ్ అందజేశారు. సుమారు 120 మంది పేషంట్లు ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరం నందు స్వర్ణముఖి ఫౌండేషన్ సభ్యులు, కోస్టల్ కేర్ హాస్పిటల్ డాక్టర్లు డాక్టర్ బ్యూలా, ఆప్తమాలజిస్ట్ డాక్టర్ టి.రామారావు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సుధారాణి, టెక్నీషియన్ వంశీ, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌డీఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-గుంటూరు : ఎన్‌డీఎస్ఎస్(నవ్యాంధ్ర దాసు సంక్షేమ సంఘం) రాష్ట్ర నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఎన్‌డీఎస్ఎస్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఆదివారం గుంటూరు యూటీఎఫ్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా చెవుల కోటిరామాంజనేయులు, అధ్యక్షులుగా మెండెం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా చెట్టెబత్తుల ఫణిప్రకాష్, కోశాధికారిగా చెవుల ఏడుకొండలు, ఉపాధ్యక్షులుగా పానెం గోవర్ధన్, చెవుల జయశంకర, అధికార ప్రతినిధిగా వీధి పాండురంగనాయక స్వామి, జాయింట్ సెక్రటరీగా వెలిశల అనిల్‌కుమార్, కోఆర్డినేటర్‌గా చెవుల ఏడుకొండలు, ఈసీ మెంబర్‌లుగా మెండెం వెంకట నారాయణ, తిరునాయిపాటి రామాంజనేయులు, న్యాయసలహాదారుగా సుద్దకట్టు అంజయ్యలు ఎన్నికయ్యారు.

ఆపదలో ఆదుకునే ఆయుధం 'ఈ-శ్రమ్' కార్డు

విశాలాంధ్ర, తెనాలి : ఆపదలో ఉన్న అసంఘటిత కార్మికులకు రక్షణ కవచంలాంటిదే 'ఈ-శ్రమ్' కార్డు లని గుంటూరు జిల్లా కార్మికశాఖ ఉప కమిషనర్ ధూళిపూడి వెంకట శివప్రసాద్ చెప్పారు. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్థానిక రత్న ఫార్చ్యూన్ కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన ఈ-శ్రమ్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల రూపాలయలు, గాయపడితే లక్ష రూపాయలు భీమాను ఉచితంగా చెల్లిస్తామని ఆయన పేర్కొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మా-ఏపి వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా మాట్లాడుతూ మానవ సంబంధాలు మరుగున పడి ఆర్థిక సంబంధాలు రాజ్యమేలుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరి జీవితానికి ఇన్సూరెన్స్ అవసరం అన్నారు. ఈ సందర్భంగా తొలి కార్డును కొలకలూరు కాలువకట్టలపై చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవిస్తున్న గిరిజనులు చెలమచేర్ల శ్రీను, రాహేలమ్మలకు అందజేశారు. కార్మిక శాఖ సహాయ కమిషనర్ యం.వినయ్ కుమార్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కరోనాలో మరణించిన కార్మికుల వివరాలకు ప్రభుత్వానికి పంపామని, దీని వలన ఆయా కుటుంబాలకు సాయం అందుతుందని తెపాలిరు. మా-ఏపి సంయుక్త కార్యదర్శి మిలటరీ ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో కార్మికశాఖ అధికారి మోహబూబ్ సుభాని, ముంబయి నటి శ్యామ వీర, బెల్లంకొండ వెంకట్, కామన్ సర్వీస్ సెంటర్ టెక్నీషియన్‌లు శివనారాయణ, పార్థసారథి, సాయి లత, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఆరోగ్యం కోసం బలవర్థక బియ్యం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని యర్రబాలెంలో రేషన్ బియ్యాన్ని తీసుకున్న కొందరు లబ్దిదారులు వంట చేయగా ఎంతకీ ఉడకడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిశాయని ఆరోపిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఆదివారం వచ్చిన కథనంపై పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ దుర్గారావు స్పందించారు. అందరికి మెరుగైన ఆరోగ్యం కోసం బలవర్ధక(ఫోర్టిఫైడ్) బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ బియ్యంపై ఎటువంటి అపోహలు చెందవద్దని, రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం ఆనవాళ్లు అని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి నెలా మొబైల్ వాహనాలు వినియోగించి కార్డుదారులు అందరికీ పోషక బియ్యం ఇంటి ముంగిట అందజేయడం జరుగుతుందన్నారు. పోషక బియ్యం, సాధారణ బియ్యం ఒకే విధంగా కనిపిస్తాయని తెలిపారు. బియ్యం ఆకారంలో ఉండే బలవర్ధక బియ్యం గింజలను సాధారణ బియ్యంతో 1:100 నిష్పత్తిలో కలపడం ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యం తయారవుతాయని తెలిపారు. అయితే ఆ రెండు రకాల బియ్యాన్ని ఒకేలా వండాలని, అదే రుచిగా ఉంటుందన్నారు. ఈ ఫోర్టిఫైడ్ బియ్యంలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 ఉంటుందన్నారు. ఈ బియ్యం ఉపయోగించడం వల్ల రక్తహీనతను నిరోధించడంతో పాటు సూక్ష్మ పోషకాల లోపాలను తగ్గిస్తుందన్నారు. మెదడు వికాసానికి, నాడీ వ్యవస్థ సాధారణ పనితీరుకు సహకరిస్తుందని తెలిపారు. ఫోర్టిఫైడ్(పోషక) బియ్యం వండటానికి ప్రత్యేక వంటక విధానాలు అవసరం లేదనే విషయాన్ని లబ్ధిదారులు గమనించాలని సూచించారు. సాధారణ బియ్యాన్ని ఎలా కడిగి శుభ్రం చేసుకుంటారో అదేవిధంగా ఫోర్టిఫైడ్ బియ్యాన్ని కడిగి శుభ్రం చేసుకోవాలన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యాన్ని కడిగే సమయంలో ఒక వేళ బియ్యపు గింజలు తేలినట్లయితే వాటిని తీసివేయరాదని, గంజి తీయకుండా ఉడక నివ్వాలన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యం అత్యుత్తమ పోషకాలతో కూడిన బియ్యం అని, ఆహారం నాణ్యతను పెంచడానికే లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫోర్టిఫైడ్ బియ్యాన్ని అన్ని వయసుల వారు వండుకు తిని మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలిపారు.

ఉమ్మడి పౌరసత్వం చట్టం దేశానికి శ్రేయోదాయకం

విశాలాంధ్ర-గుంటూరు : రాజకీయాలకతీతంగా దేశ హితం కోసం ఆలోచించే ప్రజలకు ఉమ్మడి పౌరసత్వం చట్టం ద్వారా దేశం అనేక రంగాలలో పురోభివృద్ధి చెందుతుందని ప్రముఖ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సోమసాని బ్రహ్మానంద రెడ్డి అన్నారు. భారత వికాస్ పరిషత్ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో 'యూనిఫామ్ సివిల్ కోడ్' అంశంపై స్థానిక సంగడిగుంట గుంటూరు చలమయ్య, సాధు సుబ్రహ్మణ్యం జూనియర్ కళాశాల సమావేశ మందిరంలో ఆదివారం సదస్సు నిర్వహించారు. భారత వికాస్ పరిషత్ గుంటూరు శాఖ అధ్యక్షులు టీఎన్ రాజశేఖర్ సభకు అధ్యక్షత వహించగా న్యాయవాది జూపూడి రంగరాజు మాట్లాడుతూ స్వాతంత్రానంతరం కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలతో ప్రజల మధ్య అంతరాలు ఏర్పడిన నేపథ్యంలో దివంగత ప్రధాని వాజ్‌పాయ్ ఉమ్మడి పౌరసత్వం పై రాజ్యాంగ సమీక్షకు సంకల్పించారన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు కామన్ సివిల్ కోడ్ అమలు చేస్తున్నాయని ఒక్క భారతదేశంలోనే విభజించు పాలించు చట్టాలతో కాంగ్రెస్ పార్టీ కాలక్షేపం చేసిందని విమర్శించారు. భారత రాజ్యాంగంలో ఎక్కడా లేని సంతుష్టి రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనంగా 'సెక్యులర్' పదాన్ని నాటి ప్రధాని ఇందిరా గాంధీ రాజ్యాంగబద్ధం చేసి మెజార్టీ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. కామన్ సివిల్ కోడ్ ద్వారా దేశ ప్రజల మౌలిక సామాజిక సమగ్రాభివృద్ధి కోరుకునే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక, రాజకీయ విశ్లేషకులు ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బైరిశెట్టి మల్లికార్జునరావు, సేవా భారతి శ్రీవల్లి, అంకిత్ కుమార్ జైన్, సిహెచ్ చలమయ్య, రఘువీర్, భారత వికాస్ పరిషత్ సభ్యులు, పలువురు దేశభక్తులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ప్రతిభే అవార్డులకు ప్రామాణికం కావాలి

విశాలాంధ్ర-గుంటూరు : అవార్డులు ఎవరికిచ్చినా ప్రతిభ ప్రామాణికంగానే ఇవ్వాలని, అవార్డు ప్రకటించాక ఆ అవార్డుపై విమర్శలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా సంస్థలపైనే ఉందని నాటకరంగ ప్రముఖులు, నట కంఠీరవ బిరుదాంకితులు తుర్లపాటి రాధాకృష్ణమూర్తి అన్నారు. గుంటూరు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హాలులో ఆదివారం నవ్యాంధ్ర రచయితల సంఘం గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 'కవిమిత్రుల కలయిక-కవి సమ్మేళనం' కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ద్రౌపది పాత్రతో నాటక రంగంలో ప్రవేశించానని, తర్వాత దుర్యోధనుడి పాత్ర కొన్ని వేలసార్లు పోషించానని అన్నారు. ఎన్నో అవార్డులు, ప్రశంసలు పొందానని, అప్పట్లో అవార్డులపై ఎప్పుడూ విమర్శలు వచ్చేవి కాదన్నారు. నాటకరంగంలో కొనసాగుతూనే జంధ్యాల పాపయ్యశాస్త్రి, గుర్రం జాషువా పద్యాల సాహచర్యంతో పద్యాలు కూడా రాయగలిగానని ఆయన అన్నారు. ఉత్తమ కవిత రాసిన మండే సుబ్రహ్మణ్యంని తుర్లపాటి రాధాకృష్ణమూర్తి చేతుల మీదుగా నగదు బహుమతితో సత్కరించారు. సభకు డాక్టర్ తూములూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించగా 'శ్యామ' పుస్తక అనువాదకులు కందిమళ్ళ శివప్రసాద్, డాక్టర్ వంగిపురపు శారదాదేవి, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ సొపాటి ప్రభాకర్, ఆళ్ళ నాగేశ్వరరావు, రహీమ్ సాహెబ్, కారంచేటి విజయ్ కుమార్, గోలి హనుమచ్ఛాస్త్రి, తాటికోల పద్మావతి, యక్కంటి పద్మావతి, మన్నం వెంకటగురువు, కొణతం నాగేశ్వరరావు, కె.లీలాకృష్ణ, బాబూ మస్తాన్, పింగళి భాగ్యలక్ష్మి, మండే సుబ్రహ్మణ్యం, బండికల్లు జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సమ్మేళనం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పొన్నూరు : విదేశీ విష సంస్కృతి మన దేశ యువతను పాడు చేస్తుందని నేటి యువత విదేశీ విష సంస్కృతి మోజులో పడి మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను అవలంబించడం లేదని అలాంటి యువతను చైతన్యపరిచేందుకు ప్రజానాట్యమండలి కళాకారులు సమాజాన్ని చైతన్యపరచే కళారూపాలు తయారు చేసుకుని ప్రదర్శించాలని గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. పొన్నూరులో స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద జరిగిన కళాకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగు సంస్కృతిక సమ్మేళనంలో అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొనాలని అన్నారు. ఈ నెల 27 నుంచి 30 వరకు జరిగే రాష్ట్రస్థాయి యువజన విద్య, వైజ్ఞానిక సాంస్కృతిక సమ్మేళనానికి ప్రముఖ వాగ్గేయ కళాకారులు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ప్రముఖ సినీ సంగీత దర్శకులు, గాయకులు వందేమాతరం శ్రీనివాస్, సినీ 'మా' అసోసియేషన్ ఉపాధ్యక్షులు మాదాల రవి(ఏఐవైఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుమలై రామన్, జాతీయ అధ్యక్షులు సుఖ్జిందర్ మహేశరి తదితరులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బరాజు, ఎస్‌కే కరిముల్లా, ఆరేటి సురేష్, నిమ్మకాయల దుర్గాప్రసాద్, గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు సుఖవాసి సంఘీభావం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్ : సుఖరుపేట మేనకూరు క్యాంప్ కార్యాలయంలో యువగళం పాదయాత్ర సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు, మాజీ మిర్చియార్డ్ డైరెక్టర్ ఉప్పుతల్ల సాంబశివరావు, గుంటూరు జిల్లా పార్లమెంటు వడ్డెర సాధికారిక కమిటీ అధ్యక్షుడు బత్తుల జాన్‌సైదా, లాలాపేట వెంకటేశ్వరస్వామి గుడి, కొత్తపేట ఆంజనేయస్వామి, జగన్నాథస్వామి గుడుల చైర్మన్ మారెం కిషోర్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు పెద్ది విక్రమ్, తెలుగు విద్యార్థి నాయకులు నందిపాటి హేమంత్, గొట్టిపాటి హేమంత్, మల్లెడి శంతన్, కొంతమంది బీసీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా సుఖవాసి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర పరిపాలన చేతగానీ అసమర్ధ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలన వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు అవిరళంగా చేస్తున్న పాదయాత్రకు సంఘీభావాన్ని తెలియజేశారు. పాదయాత్రలో సుఖవాసి శ్రీనివాసరావు లోకేష్‌తో సుమారు 5 కిలో మీటర్లు నడిచారు.

పేద విద్యార్థులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్ : సమాజంలో ప్రతిభ గల పేద విద్యార్థులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని మాజీమంత్రి, బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, టీడీపీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. అమరావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చంద్రమౌళి నగర్ భాష్యం స్కూల్‌లో విశ్రాంత ప్రిన్సిపల్ నూతలపాటి తిరుపతయ్య అధ్యక్షతన కన్నా లక్ష్మీనారాయణ ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యావంతులను సమాజం గౌరవిస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కొండవీటి నరసింహారావు పేద విద్యార్థులకు చేస్తున్న సాయం అభినందనీయమని కొనియాడారు. భాష్యం విద్యా సంస్థల అధినేత రామకృష్ణ మాట్లాడుతూ పిల్లలు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని దానికి అనుగుణంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అమరావతి ఫౌండేషన్ చైర్మన్ కొండవీటి నరసింహారావు మాట్లాడుతూ విద్యాభ్యాసం పెరిగితే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. రూ.5వేలు చొప్పున 40 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్‌యూ విశ్రాంత ఓడీఎస్ ప్రొఫెసర్ శామ్యూల్, ఆంధ్రా బ్యాంక్ విశ్రాంత మేనేజర్ పెద్ది సాంబశివరావు, తాళ్ళ వెంకటేష్ యాదవ్, డీసీఎంఎస్ విశ్రాంత అధికారి ఇన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

యూనిఫాం సివిల్ కోడ్ అసంబద్ధమైనది

విశాలాంధ్ర-దుగ్గిరాల : యూనిఫాం సివిల్ కోడ్ అసంబద్ధమైనది, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైనదని భారత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు షేక్ సుభాని అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన దుగ్గిరాల ముర్తుజానగర్ జెండాచెట్టు వద్ద ముస్లింలు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యూనిఫాం సివిల్ కోడ్ చట్టాన్ని దేశంలో ప్రవేశపెట్టాలని చూస్తుందని, ఇది కేవలం ముస్లింల సమస్య మాత్రమే కాదని, భిన్నమైన జాతులు, సంస్కృతులు సాంప్రదాయలున్న భారతావనిలో ఆయ వర్గాలకు మతపరమైన ఆచారాలు భిన్నంగా ఉన్నాయన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ విధించడం రాజ్యాంగం ప్రసాదించిన ఎవరి మతాన్ని వారు ఆచరించే హక్కును అరికట్టడమేనన్నారు. ఎవరి మతాచారాలను వారు పాటిస్తు సమైక్యతతో ప్రశాంతంగా జీవిస్తున్న భారతీయులలో ఆందోళనలు పేరేపించే విధంగా బీజేపీ చర్యలున్నాయన్నారు. దేశంలో ఉన్న ప్రధాన సమస్యలపై దృష్టి పడకుండా, ప్రశ్నించేవారు ఉండరాదని ప్రజలను పక్క దోవపట్టించడమే లక్ష్యంగా బీజేపీ పాలన సాగుతుందని ఆరోపించారు. ప్రజలు యూనిఫాం సివిల్ కోడ్‌ను వ్యతిరేకించాలని, లేకపోతే దేశానికి, ప్రజలకు తీరని నష్టం కలుగుతోందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముస్లీం పెద్దలు షేక్ రషీద్, పఠాన్ ఖాదర్, షేక్ జాను, షేక్ ఆయూబ్, షేక్ షీయాలీ, షేక్ ఫైరోజ్, షేక్ జాన్ సైదా, మహమ్మద్ బద్రు జమా తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని బలుసుపాడు గ్రామంలో గుంటూరు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన న్యూరాలజీ కార్డియాలజీ ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో ఆసుపత్రి తరపున వైద్యులు కృష్ణ శ్రవంత్, చదలవాడ అమూల్య కృష్ణ ప్రసాదులు వారి సిబ్బందితో పాల్గొని వైద్య సేవలు అందించారు. వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 150 మందికి వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించి వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని వైద్య బృందం తెలిపారు. వైద్య శిబిరాన్ని మండల వైసీపీ నాయకులు, గ్రామ పెద్దలు బచ్చు హనుమంతరావు, ఎంపీటీసీ సభ్యులు రాయవరపు ఉమామహేశ్వరరావులు వైద్య బృందంతో కలసి ప్రారంభించారు.

బస్సు యాత్ర విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-దుర్గి : ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తలపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి కోరారు. ఆదివారం దుర్గిలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. చంద్రబాబు నాయుడు బస్సు యాత్రకు మద్దతుగా మాచర్ల నియోజకవర్గంలో జరిగే బస్సు యాత్ర నిర్వహించి దుర్గిలో భారీ బహిరంగ సభ ఏర్పాటుకు మిర్చి యార్డు సమీపంలో స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న చంద్రబాబు బస్సు యాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నారని, దీని పురస్కరించుకుని అదే రోజున బస్సు యాత్ర కారంపూడి మండలం నుంచి బయలుదేరి దుర్గి మీదుగా మాచర్ల చేరుకుని సాయంత్రానికి దుర్గిలో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. చంద్రబాబు మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలను ప్రజల్లోకి చేరవేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి జానికీరామయ్య, సూరె క్రిష్ణ, నారయ్య, చిరుమామిళ్ళ రామారావు, ఉన్నం నరసింహం, ప్రత్తిపాటి జానయ్య, గుండాల మంగయ్య, ఓర్సు కోటేశ్వరరావు, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నూజెండ్ల : మండలంలోని ములకలూరు గ్రామంలో ఆదివారం నెక్స్ట్ జనరేషన్ ఆధ్వర్యంలో గుంటూరు హోప్‌విన్ హాస్పి టల్ వారి సౌజన్యంతో నిర్వ హించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ కంచర్ల కోటేశ్వరమ్మ బాబు ప్రారం భించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కార్పొరేట్ వైద్య సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించడం అభినందనీయమన్నారు. గుంటూరు హోప్‌విన్ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నెక్స్ట్ జనరేషన్ చైర్మన్ నాగండ్ల శివరామకృష్ణ మాట్లాడుతూ ఈ వైద్య శిబి రంలో కంటి పరీక్షలు, హృదయ సంబంధిత ఈసీజీ, పరీక్షలు, ఆర్థో, బీపీ, షుగర్, పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని 320 మంది సద్వినియోగం చేసుకున్నట్లు తెలి పారు. ఈ వైద్య శిబిరంలో నెక్స్ట్ జనరేషన్ సేవ్ ట్రెజరర్ కృష్ణవేణి, వైద్యులు నజరుద్దీన్, షమాసుల్తాన్, నాగేశ్వరరావు, సుధీర్, జగపతి, నవీన్, వలి, అనిల్, ఆశా కార్యకర్తలు మరియమ్మ, సలోమి, గ్రామస్తులు పాల్గొన్నారు.

తొలి ఏకాదశి నాడు భారీ అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: తొలి ఏకాదశి పండగ తిరునాళ్ల మహెూత్సవంలో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో తొమ్మిదో వార్షికోత్సవంలో భాగంగా తొలి ఏకాదశి నాడు 30 వేల మందికి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తానన్నారు. కమిటీ జాజుల మాల్యాద్రి, ఆధ్వర్యంలో ఈరోజు కొండపై గల శ్రీ రామలింగేశ్వర స్వామి కి పంచామృత అభిషేకములు కమిటీలోని మహిళలు సామూహికంగా రాసి పొంగళ్ళు ఏర్పాట్లు చేసి స్వామి సన్నిధిలో భక్తులకి పంచిపెట్టారు. పండగ రోజున జరిగే ఉచిత భారీ అన్నదాన కమిటీ ప్రత్యేక పూజల నిర్వహించారు. తొమ్మిదో వార్షిక అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా సేవకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 108 మంది సేవకులు, జాజుల. మాల్యాద్రి, జెట్టి. శ్రీనివాసరావు, ముప్పాళ్ళ. రమేష్ , బద్దిక. నరసింహారావు, రాము, వెంకటేశ్వర్లు, పద్మ, కృష్ణవేణి, పార్వతి ,కుమారి, ధనలక్ష్మి, చంద్రకళావతి, తదితర భక్త బృందం పాల్గొన్నారు.

ఆక్రమణలపై కమిషనర్ దృష్టి

విశాలాంధ్ర-వినుకొండ: పురపాలక సంఘ కమీషనర్‌గా భాధ్యతలు చేపట్టిన వెంకయ్య పట్టణంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. రంగనాయకస్వామి గుడి వద్ద మురుగు కాల్వ ఆక్రమించి కట్టిన బంగారుషాపు ను, పంచాయతీ రోడ్డును ఆక్రమించి కట్టిన దుకాణాలను పరిశీలించారు. వెంటనే మురుగు కాల్వ పూడికలు తీయించారు. గత మున్సిపాలిటీ కమిషనర్ గా పని చేసిన బి.శ్రీనివాసులు ఆక్రమణదారులకు ఆర్.ఓ.సి నెం:158/2019/జి1 నోటీసు తేదీ 22.05.2023 జారీ చేసిన విషయం విదితమే. పై నోటీసు గురించి చర్చించారా? లేదా తెలియాల్సివుంది. నూతన కమిషనర్‌కు స్ట్రీట్ సర్వే మ్యాపు నెం.134,136లో రోడ్డుగా నమోదైవున్న రోడ్డు నందు ఆక్రమణలు తొలగించే ధైర్యం ఉందంటారా.. వేచి చూద్దాం.

విద్యుత్ తీగలు తగిలి గేదె మృతి

విశాలాంధ్ర-రొంపిచర్ల: విద్యుత్ తీగలు తగిలి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని అన్నవరం గ్రామంలో ఆదివారం జరిగింది. దీనికి సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ గ్రామానికి చెందిన తిరువీధుల వెంకయ్య కు చెందిన గేదె మధ్యాహ్నం సమయంలో పొలాల్లో గడ్డి మేస్తుంది. ఆ సమయంలో పొలాల్లో పడిపోయిన విద్యుత్ తీగలు తగలటంతో షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పొలాల్లో విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఉండి క్రిందకు వేలాడుతున్నాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన జరిగిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం గురించి విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా వారు పట్టించుకోలేదని వారు ఆరోపించారు. మృతి చెందిన గేదె విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని బాధితుడు వెంకయ్య తెలిపారు. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

తెలంగాణ తరహా సాగుసాయం అందించాలి

26న రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ప్రజలందరికి ఆహారాన్ని అందిస్తున్న రైతులను ఆదుకొనేందుకు ప్రభుత్వాలలో చిత్తశుద్ధి లోపించిందని ఫలితంగా రైతు వ్యవసాయానికి దూరమవుతున్నాడని ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబు రావు, సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం నాయకులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర రైతు సమ్మేళనం కార్యక్రమంలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా రైతు పోరాటాలకు కార్యాచరణ రూపొందించినట్లు తెలి పారు. కేంద్ర ప్రభుత్వం 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న వాగ్దానం ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. మరోప్రక్క ప్రతి సంవత్సరం సాగు ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కౌలు రైతులు కూడా వ్యవసాయం చేయలేని దుస్థితి ఏర్పడిందని వివరించారు. ఈ దశలో రైతులు, కౌలు రైతులందరిని ఆదుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తరహాలో మన రాష్ట్రంలో ప్రతి రైతుకు ఎకరానికి రూ.10 వేలు సాగుసాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సన్నకారు రైతులు, కౌలు రైతులు అత్యధికులు రుణభారం అధికమై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు నివారించడానికి 2 ఎకరాల వరకు సాగుచేస్తున్న ప్రతి రైతుకు రూ.20 వేల వరకు పెట్టుబడి సాయం ఇవ్వాలని, రెండు ఎకరాలకు పైబడిన వారందరికి ప్రతి ఎకరాకు రూ.10 వేలు చొప్పున సాయం అందించాలని డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలన్నారు. పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఉపకరణాలను 90 శాతం సబ్సిడీతో అందించాలన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతి గ్రామాన్ని సందర్శించి రైతుల్లో అవగాహన కల్పించి, చైతన్యవంతుల్ని చేయనున్నట్లు వివరించారు. సమావేశంలో ఏపీ రైతు సంఘం ఏరియా అధ్యక్షుడు చంద్ర కొండల రావు, రైతు సంఘ నాయకులు పి.లక్షాధికారి, జి.వెంకటరాయుడు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

విశాలాంధ్ర-రెంటచింతల: వేసవిలో అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే రెంటచింతలలో 80 రోజులపాటు చలివేంద్రాన్ని నిర్వహించడం అభినందనీయమని దుర్గి మార్కెట్ యార్డు డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఫ్రెండ్స్ ఇన్ నీడ్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐదేళ్లుగా ప్రజల దాహార్తి తీర్చుతున్న పౌండేషన్ అధ్యక్షుడు పేరం చెన్నారెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. 80 రోజుల చలివేంద్రానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీటీసీ ఉమ్మా రామాంజనేయ రెడ్డి, ఉమ్మా రామ సైదా రెడ్డి, ఉమ్మా శ్రీ రామి రెడ్డి ప్రతి ఒక్కరు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నవులూరి బాస్కరరెడ్డి, జీడీసీఎంస్ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు నవులూరి వెంకటరెడ్డి, పాతపాటి పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలోని ట్రాన్స్‌జెండర్స్ ఆషాఢమాసం సందర్భంగా ప్రకాష్ నగర్‌లో వున్న గంగమ్మ అమ్మవారికి ఆదివారం మేళాలతో ఊరేగిం పుగా వెళ్లి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిక్షాటన చేసి జీవనం సాగిస్తున్న తమకి దానం చేసిన ప్రతిఒక్కరూ పిల్లాపాలతో చల్లగా సుఖసంతోషాలతో వుండాలని కోరుకుంటామన్నారు. ప్రతి ఆషాడం కూడా ఇలాంటి పూజలను నిర్వహిస్తామని మొదటి సరిగా పల్నాడు జిల్లాగా ఏర్పడిన తరుణంలో తాము పల్నాడు జిల్లాలో ఉన్నందుకు గర్వపడుతున్నామన్నారు. తమకు అన్నివిధాలుగా సహకరిస్తున్న కలెక్టర్‌కు, అధికారులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియచేస్తున్నామన్నారు.

వైసీపీ కార్యకర్తలకు ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని కర్లపూడి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త పత్తిపాటి కిషోర్ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కిషోర్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కిషోర్ మృతికి సంతాపం తెలిపారు.
గోపయ్యకు నివాళి: మండలంలోని కర్లపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కొయ్యలమూడి గోపయ్య(బుజ్జి) సంస్మరణ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

బస్సు యాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల టీడీపీ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27న చేపట్టనున్న భవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలని టీడీపీ నేతలు శనివారం విజయపురిసౌత్‌లో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు నేరేటి వీరాస్వామి యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 27న కారంపూడి మండలం పేసన్నిగండ్లలో ప్రారంభమై మాచర్ల పట్టణంలోకి బస్సు యాత్ర చేరుతుందని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో బస్సు యాత్ర ద్వారా ప్రజల్లోకి వెళున్నారని, ఈ యాత్ర ద్వారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. పేదలను సంపన్నులుగా చేసే దిశగా టీడీపీ మేనిఫెస్టో రూపొందిందని అన్నారు. బస్సు యాత్రలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గ్రామ సచివాలయంలో చోరీ

విశాలాంధ్ర-నాదెండ్ల : నాదెండ్ల మండలం గణపవరం 2 సచివాలయంలో చోరీ జరిగింది. శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు మెయిన్ గేటుకు ఉన్న తాళాలను పగలగొట్టి లోనికి ప్రవేశించారు. సచివాలయంలో ఉన్న ఒక లాప్‌టాప్‌తో పాటు మరికొన్ని పరికరాలు చోరీ గురైనట్లు గుర్తించి పంచాయతీ కార్యదర్శి ఆరోపల్లి శేఖర్ నాదెండ్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

టీడీపీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : గ్రామీణ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపునిచ్చారు. నియోజవర్గ కేంద్రమైన పెదకూరపాడులో కార్యకర్తలు, నాయకులకు ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొమ్మాలపాటి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అధ్యయం చేసి ప్రజలకు అండగా ఉండాలని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు తప్ప అభివృద్ధి ఎక్కడ జరగలేదని అన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేసే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సంవత్సరాల కాలంలో నియోజవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరుగలేదని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో 2024లో నారా చంద్రబాబు నాయుడుని సీఎం చేయాల్సిన బాధ్యత ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త, నాయకులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తి రమేష్, భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, గుంటుపల్లి కోటేశ్వరరావు, గుడిపూడి బాబురావు, బత్తిన వెంకట్రావు, పాటిబండ్ల బాలయ్య, గల్లా బాబురావు, వేల్లలచేరువు సురేష్, పుట్టి సత్యనారాయణ, మల్లెల సంజీవరావు, గోగులపాటి వెంకటేశ్వరరావు, షేక్ అలీముల మౌలాలి, షేక్ ముంతాజ్, కంచర్ల సుధాకర్, ఎస్‌కే మస్తాన్‌వలి, గోగలపాటి కోటేశ్వరరావు, మద్దినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణ పరిధి లోని కాకాని గ్రామం నుండి ములకలూరు వరకు సోమవారం సాగబోయే బస్సు యాత్ర లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఆదివారం డాక్టర్ అరవింద బాబు ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మహానాడు వేదికగా అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త, నాయకుని బాధ్యతన్నారు. వైసీపీ దుర్మార్గాలను, దుష్ట రాజకీయాలను, అవినీతి, అక్రమాలను ప్రజాక్షేత్రంలో ప్రజలకు తెలిపి వైసీపీని ప్రజా కోర్టులో దోషిగా నిరూపించాలన్నారు. టీడీపీ నిర్వహించబోయే ఈ బస్సు యాత్ర వైసీపీ అధికారానికి చరమగీతం పాడే అంతిమయాత్ర కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్, మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పులిమి రామిరెడ్డి, మెట్టు వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీలు మన్నన్ షరీఫ్, మొండితోక రామారావు, కడియం కోటి సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ నాగజ్యోతి, తెలుగు యువత నాయకులు కుమ్మెత కోటిరెడ్డి, గాడిపర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలానికి రూ.7.35 కోట్లు మంజూరు

విశాలాంధ్ర-శావల్యాపురం : జలజీవన్ మిషన్ పథకం ద్వారా శావల్యాపురం మండలంలోని 17 గ్రామాలకు ప్రభుత్వం రూ.7.35 కోట్లు నిధులను మంజూరు చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కుమార్ రాజా ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, జలజీవన్ మిషన్ ద్వారా కారుమంచి, వయ్యకల్లు, గుంటుపాలెం, కొత్తలూరు గ్రామాలలో ఇంటింటికీ కొలాయిలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం 17 గ్రామాలకు టెండర్ ప్రక్రియ జరుగుతుందని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. చిన్నకంచెర్లకు రూ.50 లక్షలు నిధులు మంజూరు కాగా వాటిలో రూ.22 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టామని, మిగిలిన నిధులతో కొంతమేర పైప్ లైన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చిన్నకంచెర్ల, ముంద్రువారిపాలెం రెండు గ్రామాలకు సంయుక్తంగా ఉన్న తాగునీటి పథకాన్ని ముంద్రువారిపాలేనికి కేటాయించి కొత్తగా చిన్నకంచెర్లకు తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మండలంలోని వేల్పూరు, పోట్లూరు, కనమర్లపూడి, ముంద్రువారిపాలెం, మతుకుమల్లి గ్రామాలలో ఆర్వో ప్లాంట్ల నిర్మాణానికి రూ.2 లక్షలు చొప్పున నిధులు కేటాయించగా గదుల నిర్మాణం చేపట్టామని, ఎంపీ సిపార్సుల మేరకు బాలవికాస స్వచ్ఛంద సేవాసంస్థ ఆర్వో ప్లాంట్లకు మిషనరీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆకాశ్ పాల్గొన్నారు.

సాగు సాయం రూ.10 వేలు అందించాలి : రాము

విశాలాంధ్ర-బొల్లాపల్లి : తెలంగాణ ప్రభుత్వం తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు రూ.10 వేల సాగు సాయం మన రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలనీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలంలోని గుట్లపల్లి, కంద్రిక, గంగుపల్లి, గంగుపల్లి తండా, సరికొండపాలెం తదితర గ్రామాలలో ఉలవలపూడి రాము విస్తృతంగా పర్యటించి రైతులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులతో మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రతి రైతు రూ.2.45 లక్షల రుణ భారంతో దేశంలో ఆత్మహత్యల్లో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వీరిలో అత్యధికులు పేద రైతులు, కౌలు రైతులేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయని, కనీస మద్దతు ధరలకు కూడా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేకపోతున్నారన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమీషన్ సిఫారసులను ప్రభుత్వాలు అటకకెక్కించాయన్నారు. రైతు సంఘాలు కోరుతున్నట్లు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసేందుకు ప్రభుత్వాలు ఏమాత్రం సిద్ధంగా లేవని అన్నారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న వాగ్దానం అమలుకు నోచుకోలేదని, మరో ప్రక్క ప్రతి సంవత్సరము సాగు ఖర్చులు పెరిగిపోతూనే ఉన్నాయన్నారు. ప్రజలందరికీ ఆహారానందిస్తున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు. రైతాంగ సమస్యలన్ని పరిష్కారం కోరుతూ ఈ నెల 26 నుంచి జూలై 30 వరకు నిర్వహించే దశల వారి పోరాటంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, యోహాన్, అబ్బులు, యోగయ్య, కోటేశ్వరరావు, లక్ష్మయ్య, చిన్నకొండలు, కోటేశ్వరరావు నాయక్, శీను నాయక్, దశరథ్, మల్లికార్జునరావు తదితర రైతు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు కరపత్రాలను పంపిణీ చేసి రైతాంగ సమస్యలు పోరాటానికి సంఘటితమై కదిలి రావాల్సిందిగా కోరారు.

మాలలకు ప్రాధాన్యత ఇవ్వని ఏ పార్టీకైనా తగిన బుద్ధి చెబుతాం

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రంలో మాలలపై దాడులు పెరిగిపోయాయని మాలలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఆయా రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని సముచిత స్థానాలు ఆయా రాజకీయ పార్టీలలో మాలలకు ఇవ్వటంలో విఫలం చెందారని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ విమర్శించారు. పట్టణంలో సీపీఐ కార్యాలయంలో జరిగిన మాల మహానాడు వినుకొండ నియోజకవర్గం మాలల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హేమా ప్రసాద్, మండలాల నాయకులు గ్రామ కమిటీతో పాటు ఉద్యోగస్తులు పాల్గొన్నారు. నూతన కమిటీలో భాగంగా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులుగా కొంద్రు విజయ్‌ని, వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా కీర్తిపాటి వెంకటేశ్వర్లుని శావల్యపురం మండల మహిళా అధ్యక్షురాలిగా నక్క శ్రీదేవిని ఈ సమావేశంలో ఎంపిక చేస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో మాలల ఐక్యత కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ పని చేస్తుందని అన్నారు. మాలలను గుర్తించలేని ఏ పార్టీకైనా పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. తదుపరి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ కమిటీలో పనిచేసే ప్రతి ఒక్కరు తమ తమ కుటుంబాలకు ఇవ్వాల్సిన సమయాన్ని ఖర్చు పెట్టాల్సిన రూపాయిని జాతి ప్రయోజనాల కోసం ఖర్చుపెట్టి తిరుగుతున్నారని అలాంటి నీతి కలిగిన నాయకులను నియోజకవర్గంలో అందరూ ఆదరించాలని ఎంతటి సమస్యనైనా పార్టీలకతీతంగా పరిష్కారానికి కృషి చేస్తామని భవిష్యత్తులో ఈ పల్నాడు ప్రాంతంలో మాలల సత్తా చూయించేందుకు బహిరంగ సభను వచ్చే నెలలో నిర్వహిస్తామని నూతనంగా ఎంపిక కాబడిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతి ప్రయోజనాల కోసం పనిచేయాలని తెలియజేశారు. నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఏర్రయా, కొమ్మ తోటి కృపయా, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి విజయేంద్రావు, నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు గుడిపూడి ఏసురత్నం, నియోజకవర్గ సెక్రటరీ గుండా బత్తిని రఘు తో పాటు వినుకొండ మండల ట్రెజరర్‌గా తొట్టెంపూడి ఏసుబాబుని, వినుకొండ మండల యూత్ అధ్యక్షులుగా పిడతల ప్రసన్నని ఎంపిక చేస్తూ నియామక పత్రాలు అందజేశారు.

బీసీల సంక్షేమం టీడీపీతోనే: కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి : బీసీల సంక్షేమం తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమని మాజీ మంత్రి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ప్రైవేట్ మీటింగ్ హాల్‌లో జరిగిన నియోకవర్గ బీసీ సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగాలంటే చంద్రబాబు నాయుడు లాంటి అనుభవం కలిగిన నాయకుడు కావాలన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే వెనుకబడిన తగతుల పార్టీ అన్నారు. రానున్న కాలంలో బీసీలంతా పార్టీ పూర్వవైభవాన్ని తీసుకురావటం కోసం ముందుకు సాగాలన్నారు. బీసీలను వైసీపీ ప్రభుత్వం అన్ని దశల్లోనూ అణగతొక్కుతోందని, బీసీలందరూ ముక్తకంఠంతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన తరుణం వచ్చిందన్నారు. ఆత్మీయ సమావేశంలో పార్టీ నాయకులు, సీనియర్ న్యాయవాదులు వెంకట కోటయ్య, సీతయ్య, నియోజకర్గస్థాయి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంబటి... హద్దు మీరి మాట్లాడొద్దు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మంత్రిగా బాధ్యత వహిస్తున్న అం బటి రాంబాబు ఆయన శాఖపై దృష్టి పెట్టకుండా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రపై నోటికి వచ్చినట్టు మాట్లా డుతున్నారని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు విమర్శించారు. సత్తెనపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబటి రాంబాబు పెద్దమనిషి తరహాలో వ్యవహరిస్తారని అందరం భావించా మని, ఆయన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఎంతో కొంత అనుభవం ఉన్న వ్యక్తి ఇరిగేషన్ మీద శ్రద్ధ వహిస్తారని అందరం భావించామని, ఇంతవరకు పంట కాలువ నుంచి గంపెడు మట్టి కూడా తీయకపోవడం చేతగాని తనానికి నిదర్శనమని ఎద్దేవాచేశారు. జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పార్టీ ప్రస్థానాన్ని తమకు నచ్చిన విధంగా కొనసాగిస్తున్నాయని, మధ్యలో అంబటికి వచ్చిన బాధ ఏంటని ప్రశ్నించారు. మా ప్రచారానికి మాకు నచ్చిన పేరు పెట్టు కుంటామని... ఆ పేరు విషయంలో అంబటి వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా అంబటి హద్దుల్లో ఉండి ప్రవర్తిస్తే మంచిదని, అలా కాని పక్షంలో జనసైనికులు కూడా హద్దు మీరి ప్రవర్తించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నారదాసు రామచంద్ర ప్రసాద్, శిరిగిరి శ్రీనివాసరావు, తిరుమలశెట్టి మల్లేశ్వరి, చట్టాల త్రినాథ్, వల్లెపు శ్రీనివా సరావు, పసుపులేటి వెంకటస్వామి, అల్లం శెట్టి వెంకటేశ్వర్లు, అంచుల అనేష్, నాగూర్ వలి, శిరిగిరి మణికంత తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను విమర్శించే స్థాయి కన్నాకు లేదు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : అధికారం కోసం రోజుకొక పార్టీలో చేరే మాజీ మంత్రి కన్నాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను విమర్శించే అర్హత లేదని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర రెడ్డిని, వైఎస్ జగన్‌ను రాష్ట్ర ప్రజలకు అందించిన మంచి మనిషి రాజారెడ్డి అన్నారు. రాజశేఖర్ రెడ్డిపై విమర్శ చేసే కన్నా ఆనాడు మంత్రివర్గంలో ఉనప్పుడు తెలియలేదా అన్నారు. జగన్‌ను విమర్శస్తున్న కన్నా వైసీపీలో చేరేందుకు సిద్ధమై బీజేపీ బెదిరిస్తే గుండె నొప్పి అంటూ తప్పించుకున్నది వాస్తవం కాదా అన్నారు. నా గురించి రేపల్లెలో అడగవలసిన అవసరం లేదని పది సంవత్సరాల నుంచి సత్తెనపల్లిలో ఉంటున్నానని ఇక్కడి ప్రజలను అడిగితే వారే నా గురించి చెబుతారన్నారు. రోజుకొక పార్టీలో చేరే కన్నాను గురించి ఆయన వార్డులో బీజేపీ, పార్టీలో సోము వీర్రాజు, అమిత్ షాలను అడిగితే తెలుస్తుందన్నారు. పార్టీ అభ్యర్థుల కోసం ఇచ్చిన డబ్బును కాజేసిన కన్నాకు జగన్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. తాను ఎప్పుడో చెప్పానని తాను చివరివరకు సత్తెనపల్లిలోనే ఉంటానని అసలు కన్నా సత్తెనపల్లిలో పోటీ చేస్తాడా అని ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ నాయకులు పక్కాల సూరిబాబు, చల్లంచర్ల సాంబశివరావు, అచ్యుత శివప్రసాద్, నాగుల్ మీరాన్, యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోని ప్రభుత్వం : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఖరీఫ్ సాగుకు రైతులను సన్నద్ధం చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. పంటల సాగుపై ప్రభుత్వానికి కనీసం ప్రణాళిక కూడా లేదని ఎద్దేవా చేశారు. చిలకలూరిపేటలోని తన నివాసంలో ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. అన్నదాతలకు అవసరమైన అన్ని రకాల సేవలు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెబుతోందని.. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే భిన్నంగా కనిపిస్తోందని అన్నారు. రైతులు అడిగే విత్తనాలు, ఎరువులు, పురుగులమందులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో లేక అలంకారప్రాయంగా మారాయిని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రైతులకు అవసరమైన రకాలేవీ ఆర్బీకేల ద్వారా ఇవ్వడం లేదని.. ఇచ్చిన కాసిన్ని కూడా అధికార పార్టీకే చెందిన వారికే అందుతున్నాయని.. రైతులు నల్లబజారులో అధిక ధరలకు కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రత్తిపాటి అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో అన్నదాతలకు అరకొరగా విత్తనాలు, ఎరువులు అందించడం మినహా రైతులకు ఉపయోగపడే సేవలేవీ అందడం లేదని తెలిపారు. సాగు సమయానికి విత్తనాలు, ఎరువులు అందుబాటులో లేనప్పుడు రైతు భరోసా కేంద్రాలతో ప్రయోజనం ఏంటని ప్రత్తిపాటి ప్రశ్నించారు. డిమాండ్‌ను బట్టి వ్యాపారులు సీజన్‌లో విత్తనాలు, ఎరువుల ధరలు అమాంతం పెంచేస్తున్నారని తెలిపారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమయ్యే విత్తన రకాలను ఆర్బీకేల ద్వారా సరఫరా చేయాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.

బ్రాహ్మణ కుటుంబాలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణుల కుటుంబాలకు ఆదివారం రూ. 3లక్షలు అందజేశారు. నారా ఫౌండేషన్ కార్యాలయంలో విద్య, వైద్య ఖర్చులు నిమిత్తం 60 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున మొత్తం రూ. 3లక్షల ఆర్థిక సహాయం ఫౌండేషన్ సభ్యులు అందించారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు దగ్గుమల్లి సాంబశివరావు, యన్నం వెంకటరామిరెడ్డి, కుంటా సదాశివరావు, గొట్టిపాటి రామారావు, తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి కుర్రా అప్పారావు, తిమ్మాపురం గ్రామ మాజీ సర్పంచ్ పావులూరి శ్రీనివాస్ రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండ్రగుంట శ్రీనివాసరావు, గంజి మోహన్, దగ్గుమల్లి కోటేశ్వరరావు, ములకలేదు సుధాకర్ శర్మ, పావులూరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్ పోయింది

పల్నాడు జిల్లా మాచవరం మండలం మాచవరం గ్రామానికి చెందిన **బలుసుపాటి లక్ష్మి** అను నేను బస్సులో పిడుగురాళ్ల నుండి మాచవరం వస్తుండగా మార్గమధ్యంలో ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్ పేపర్లు పోయినవి. ఎవరికైనా దొరికినచో మాకు తెలియ పరచగలరని కోరుచున్నాము. మా సెల్ నెంబర్ **9391626182**

నిరసన దీక్ష విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని, ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలని కోరుతూ.. గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ఈనెల 28న బుధవారం జరిగే నిరసన దీక్షలో రైతులు, ప్రజలు అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహనరావు పిలుపిచ్చారు. ఆదివారం మండలంలోని అడుసుమల్లి గ్రామంలో రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వాగ్దానాలతోనే సరిపెడుతుందని, నిధులు మంజూరు చేయటం లేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి గుంటూరు ఛానల్ అభివృద్ధికి సహకరించాలని, పర్చూరు వరకు పొడిగించినట్లయితే 50 గ్రామాల ప్రజలకు తాగునీటికి, 50 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలుగుతుందని రాజమోహనరావు తెలిపారు. నిరసన దీక్షలో పాల్గొనాలని రైతులను, ప్రజలను కోరారు.

విద్యారంగ అభివృద్ధికి రోటరీ సహకారం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజక వర్గంలోని రామాపురం సున్నపువారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఐ.బాబూరావు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన వాటర్ ట్యాంకు పైప్ లైన్, ఫ్యాను, ట్యూబ్ లైట్లు అందిస్తున్నామని అన్నారు. విద్యారంగ అభివృద్ధికి రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, విద్యార్థులు చక్కని వాతావరణంలో చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుభాషిణి, రామకృష్ణ, మురళీ కృష్ణ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనధికార హోర్డింగ్‌లు తొలగింపు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రస్తుతం వర్షా కాలం ప్రారంభం అయిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చీరాలలో అనేక కూడలి ప్రాంతాలలో ప్రమాదకరంగా ఉన్న అనధికార హోర్డింగ్‌లను తొలగిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. గతంలో వర్షాలు, గాలుల వలన జరిగిన ప్రమాదకర సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యగా వీటిని తొలగిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి హెూర్డింగ్‌లను ఎవరైనా గుర్తిస్తే మునిసిపల్ కార్యాలయానికి తెలియ చేస్తే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

రోటరీ క్లబ్‌కు సూపర్ స్టార్ క్లబ్ అవార్డు

విశాలాంధ్ర-అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ అద్దంకికి 113 క్లబ్స్‌లో సూపర్ స్టార్ అవార్డు దక్కించుకుంది. ఆదివారం గుంటూరులో జరిగిన రోటరీ డిస్ట్రిక్ట్ 3150 క్లబ్ వార్షిక సమావేశంలో అవార్డును డిస్ట్రిక్ట్ గవర్నర్ తాళ్ళ రాజశేఖరరెడ్డి రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావుకు అందజేశారు. ఆంధ్ర రీజియన్‌లో ఉత్తమ ద్వితీయ ప్రెసిడెంట్ అవార్డు కూడా సందిరెడ్డి శ్రీనివాసరావు అందుకున్నారు. ఇంకా వివిధ విభాగాలలో 17 అత్యుత్తమ సేవా సర్టిఫికెట్స్ కూడా అందుకున్నారు. రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాస రావుతో పాటు సభకు 35 మంది రోటరీ సభ్యులు అద్దంకి నుండి హాజరయ్యారు. ఉత్తమ అవార్డు అందుకున్న రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావును క్లబ్ సభ్యులు అభినందించారు.

వృద్ధాశ్రమంలో చీరల పంపిణీ

విశాలాంధ్ర - చీరాల : పట్టణంలో కోటయ్య అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధ మహిళలకు దాతలు చీరలు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఇంకొల్లు ఇడుపులపాడుకు చెందిన దాత మద్దాల సుబ్బిశెట్టి సహకారంతో చీరలు అందజేశారు. ఈసందర్భంగా ఆశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు దాతలు ఇలా ముందుకు రావడం అభినందనీయమన్నారు. దాతల సహాయ సహకారాలు అందజేస్తూ వృద్ధాశ్రమానికి అండగా ఉంటున్నారని చెప్పారు. గతంలో కూడా దాత సుబ్బిశెట్టి అనేక వృద్ధాశ్రమానికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో ప్రతినిధి అమరా రాఘవరావు, వృద్ధాశ్రమ ప్రతినిధులు శ్యాం, శ్రీను, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇపురుపాలెంలో చోరీ

విశాలాంధ్ర - చీరాల : మండలం ఈపురుపాలెంలో ఓ ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈపురుపాలెంకు చెందిన కరిముస్ అనే మహిళ పిల్లలతో ఇంటి తలుపులు వేసి పిల్లలను తీసుకొని బయటకు వెళ్లింది. అనంతరం సాయంత్రం ఇంటికి వచ్చి చూసుకునేసరికి ఇంటి తలుపులు, బీరువా తెరచి ఉండడాన్ని గుర్తించి చోరీ జరిగినట్లు తెలుసుకుంది. దీనిపై శనివారం రాత్రి ఈపురుపాలెం పోలీసులకు కరీముస్ ఫిర్యాదు చేసింది. బీరువాలో ఉన్న రూ. 68 వేల నగదు అపహరణకు గురయ్యాయని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఈపురుపాలెం ఎస్సై జనార్దన్ తెలిపారు.

మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల కరస్పాండెంట్‌గా గోగినేని

విశాలాంధ్ర - బాపట్ల : మండలంలోని జిల్లెళ్లమూడిలోని మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల కరస్పాండెంట్‌గా విద్యావేత్త, కళాశాల పూర్వ విద్యార్థి సమితి అధ్యక్షులు గోగినేని రాఘవేంద్రరావు ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. శ్రీ విశ్వ జనని పరిషత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ గిరిధర కుమార్ కళాశాల అభివృద్ధి కమిటీ కన్వీనర్, ఆంధ్రాబ్యాంకు రిటైర్డ్ జనరల్ మేనేజర్ బొప్పూడి రామబ్రహ్మం సమక్షంలో రాఘవేంద్రరావుకు నియామకపత్రం అందచేశారు. రాఘవేంద్రరావు గత నాలుగు దశాబ్దాలుగా భట్టిప్రోలు మండలం పెద్దలంకలో స్వాతి విద్యాసంస్థలు విజయవంతంగా నడుపుతున్నారు. ఐదు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలకు సంస్కృతపండితులను, తెలుగు ఉపన్యాసకులను అందిస్తున్నారు. ఈ కళాశాలను అన్నివిధాలుగా తీర్చిదిద్దుతానని రాఘవేంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ జానపద గాయకుడు, పూర్వ విద్యార్థి దామోదర గణపతిరావు, రచయిత డాక్టర్ జయంతి చక్రవర్తి, పూర్వ విద్యార్థి సమితి కోశాధికారి పానుగుపాటి సత్యనారాయణరావు, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ సశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచి గురవయ్య మృతికి సంతాపం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం జమ్ములమడక మాజీ సర్పంచ్ పోతుల గురవయ్య (60) ఆదివారం మృతి చెందటం బాధాకరమని జడ్పిటిసి మడ తల కస్తూరి రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోతుల గురవయ్యతో గత 30 సంవత్సరాలుగా రాజకీ యంలో సన్నిహితంగా నమ్మకస్తుడైన స్నేహితునిగా ఉన్నాడని నిస్వార్ధమైన రాజకీయ నాయకులు కోల్పోయి నట్లు వెల్లడించారు. పోతుల గురవయ్య కుటుంబ సభ్యు లకు జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వంగపాడు ఎంపిటిసి మడతల హజరతమ్మ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వేడేక్కిన రేపల్లె రాజకీయం..!

విశాలాంధ్ర - రేపల్లె : నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎన్నికల ప్రచారాన్ని తలదన్నే రీతిలో అధికార పార్టీ నాయకులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటూ ప్రభుత్వానికి మరోసారి అండగా ఉండాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముందస్తు ఎన్నికలు ఉండవని చెప్తూనే ప్రచార హెూరు పెంచటం వెనుక రాజకీయ వ్యూహం దాగి ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతి విషయాన్ని వైసీపీ సోషల్ మీడియా సిబ్బంది, ఐ ప్యాక్ టీమ్ సమన్వయంతో ఓటరులను ఆకర్శించే విధంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేపై పోస్టులు పెడుతూ ప్రచారం చేస్తున్నారు. టీడీపీ గ్రాఫ్ పడిపోయిందని రానున్న ఎన్నికల్లో వైసీపీ మరలా అధికారంలోకి వస్తుందని జోస్యం చెబుతూ ప్రచారం చేస్తున్నారు. గడపకు మన ప్రభుత్వం పేరుతో వైసిపి కేడర్ మొత్తం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలతో మమేకం అవుతున్నారు. మరో ప్రక్క జగనన్నకు చెబుదాం కొనసాగింపులో భాగంగా జగనన్న సురక్ష పేరుతో అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంట రీలు, గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. అటు నాయకులు, ఇటు అధికారులు ఒకరి తరువాత మరొకరు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అందించే పలు సేవలను నెల రోజుల పాటు ఉచితంగా అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వాలంటరీలు ప్రతి ఇంటికి వెళ్లి వారికి అందించాల్సిన సేవలను నమోదు చేసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీచేశారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందనివారిని గుర్తించి తక్షణమే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని అర్హతే ప్రామాణికంగా కుల మత పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పదే పదే నొక్కి వక్కాణిస్తున్నరు. మరో వైపు ప్రతిపక్ష పార్టీ నాయకులు టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ గత కొన్ని నెలలుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేరు. ఏదో మొక్కుబడి కార్యక్రమాలకు తప్ప, ప్రజలకు చేరువైన సంఘటలను దాదాపు లేవనే చెప్పాలి. ఇది అదునుగా భావించిన వైసీపీ సోషల్ మీడియాలో ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్‌పై ఘాటుగా విమర్శలు చేస్తున్నారు. విజి టింగ్ వీసాపై వచ్చే ఎమ్మెల్యే అంటూ పోస్టులు పెడుతు న్నారు. ఎమ్మెల్యే అందుబాటులో ఉండకపోవటంతో టీడీపీ నాయకులకు నైరాశ్యం అలుముకుంది. నాయకుల మధ్య ఉన్న సమన్వయ లోపం కారణంగా నాయకుడు వచ్చినప్పుడే పార్టీ కార్యాలయానికి వస్తున్నారు తప్ప ఏ కార్యక్రమాన్ని చేయటం లేదని పార్టీ శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. మొన్నటి వరకు నియోజకవర్గంలో టీడీపీ ఓటుబ్యాంక్ 60 శాతం ఉండగా నేడు 50 శాతంగా ఉందని ఓ సర్వే రిపోర్టు అంచనా. ఇదే పరిస్థితి కోన సాగితే రానున్న ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని రాజకీయ మేధావులు హెచ్చరిస్తున్నారు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీ నేతలంతా అసెంబ్లీలో ఉంటే అప్పటి ప్రతిపక్ష పార్టీ నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర పేరుతో, బసు యాత్రలు, ప్రత్యేక సభలు సమావేశాలతో ఎమ్మెల్యేలను ఎంపీలను సిద్ధం చేసుకుని ప్రజల్లో ఉన్నారు. ప్రస్తుతం సీఎం జగన్ మోహన్ రెడ్డి నాయకులతోను, అధికారులతోను సమీక్షా సమావేశాలు నిర్వహించి వారికి దిశ నిర్దేశం చేస్తూ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు కుట్రలు కుయుక్తులు పన్నుతూ మనందరి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారంటూ ప్రజలకు చేరువ అయ్యేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్ర చరిత్రలోనే 2024 ఎన్నికలు అత్యంత ప్రాధాన్యను సంతరించుకున్నాయి. ఈ ఎన్నికలు అత్యంత ఖరీదు అయినవి కావటం ఒక విశేషం కాగా ఈ ఎన్నికల్లో ఏ పార్టీ ఓడిపోయిన, ఆ పార్టీకి కొంత కాలం మనుగడ ఉండదని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

వైసీపీ వ్యూహాత్మక ఎన్నికల ప్రచారం
అధికారమే లక్ష్యంగా అడుగులు
వినూత్న కార్యక్రమాలతో నిరంతరం ప్రజల్లో
టీడీపీ గ్రాఫ్ పడిపోయిందంటూ ప్రచారం

గ్రామాల అభివృద్ధే జగనన్న లక్ష్యం: చైతన్య

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే అజెండాగా మారుమూల గ్రామాలలో సైతం ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొప్పరపాలెం, కే రాజుపాలెం గ్రామాలలో పలు ప్రారంభోత్సవాలు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. కొప్పెరపాలెం గ్రామంలో రూ. 40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కే రాజుపాలెం గ్రామంలో ఎన్ఎస్పి కెనాల్ నుండి మంచినీటి చెరువుకు రూ. 40 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన పైపులైను,చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. రూ.10 లక్షలతో సాధారణ నిధులతో బిసి కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామాలలోని ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంతో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ జనారంజక పాలన చేస్తూ, ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారి కోసం జగనన్న సురక్ష పథకం ప్రవేశపెట్టి తద్వారా విప్లవత్మక మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర చరిత్రలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలన్న అభివృద్ధి జరగాలన్న మరొకసారి జగనన్నకు ప్రజలంతా అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ సీనియర్ నాయకులు బాచిన చెంచు గరటయ్య, జిల్లా రైతు అధ్యక్షులు సంతమాగులూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, సర్పంచి వల్లంరెడ్డి అమల, ధూళిపాళ్ల బుల్లిరామయ్య, జూపల్లి రాఘవరావు, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు, మండల కో-ఆప్షన్ సభ్యులు షేకు శ్రీనువలి, ప్రచార కమిటీ అధ్యక్షుడు టి.నరేష్, జి సీతారెడ్డి, సుబ్బారావు, ఎర్రకుల వెంకటేశ్వర్లు, జి.వెంకటరామిరెడ్డి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సేవా లక్ష్యంగా ఆవుల సంక్షేమ సేవా సంస్థ ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల : సమాజంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి నిస్వార్థంగా సేవ చేయాలనే లక్ష్యంతో ఆవుల సంక్షేమ సేవా సంస్థ ప్రారంభించినట్లు వ్యవస్థాపకులు విశ్రాంత ఆర్మీ ఉద్యోగి ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఆవుల మహేష్ ఆధ్వర్యంలో ఆవుల సంక్షేమ సేవా సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఆవుల మహేష్ మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకులు ఆవుల వెంకటేశ్వర్లు మానవతా దృక్పథంతో ఎన్నో సంవత్సరాలుగా స్వచ్ఛందంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సేవలను విస్తృతం చేయాలనే ఉద్దేశ్యంతో ఆవుల సంక్షేమ సేవా సంస్థను ప్రారంభించి సమాజానికి మరెన్నో కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజా సేవలో తను ఎప్పుడు ముందుంటారని మచ్చలేని మనిషిగా సంస్థను ప్రారంభించి అందరినీ భాగస్వాములు చేసినందుకు గర్వకారణంగా ఉందన్నారు. వ్యవస్థాపకులు చైర్మన్ ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి మానవసేవయే మాధవసేవ ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే మంచి సూక్తులతో సంస్థ ద్వారా అందరం ఒకే మాట మీద ముందుకు సాగుదామన్నారు. ఎవరైనా మానవత్వంతో సేవా భావంతో ఉన్నవారికి ఈ సంస్థలో ఎప్పుడు స్థానం ఉంటుందని అన్నారు. ముమ్ముందు మరెన్నో మంచి కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. అభాగ్యులకు ఈ సంస్థ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ముందుగా గౌరవ సభ్యులు రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ పి.బలరామకృష్ణ, ఎన్ఎస్పి రాజు, గిరిజారాణి, రోజున్‌బాబు, సుధాకర్ చీరాల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆవుల వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ బాలాజీ, వై వాసు, ఎం.నాగరాజు, మంచాల ఆనంద్, దేవా, శ్రీధర్, నాగూర్ షరీఫ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దళిత కౌలు రైతులపై దాడి దుండగులను కఠినంగా శిక్షించాలి

- గుదే రాజారావు

విశాలాంధ్ర - బాపట్ల : దళిత కౌలు రైతులపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘ కన్వీనర్ గుదే రాజారావు తెలిపారు. బాపట్ల మండలం చుండూరుపల్లికి చెందిన మెరుగుమాలు సతీష్ అతని భార్య రాహేలును పథకం ప్రకారం వేటకొడవల్లతో అత్యంత కిరాతకంగా నరికి చంపడానికి ప్రయత్నించిన కమ్మ సామాజిక వర్గానికి చెందిన అంకమ్మ చౌదరి అతని భార్య సుజాతచ కుమారుడు దినేష్ మరో ఇద్దరిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ఈనెల 27 తారీఖున మంగళవారం అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు సారథ్యంలో ఛలో బాపట్ల పిలుపునకు సిద్ధం చేశామన్నారు. రాజకీయ ఒత్తుళ్లకు తలవంచకుండా వెంటనే ముద్దాయిలను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజారావు పోలీసులను కోరారు.

నల్లమలలో రెండు రోజులు గడిపిన మంత్రి

- గిరిపుత్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయమని వెల్లడి
- ప్రత్యేక వాహనాల్లో క్లిష్టమైన ప్రయాణం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : దట్టమైన నల్లమల అడవి ప్రాంతంలో ప్రత్యేక వాహనాల ద్వారా క్లిష్టమైన ప్రయాణాన్ని కొనసాగించడంతోపాటు రెండు రోజులపాటు గిరిజనుల మధ్య రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ గడిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో పాటు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసే ఆయన శని, ఆదివారాలు యర్రగొండపాలెం మండలం పాలుట్ల గిరిజన గూడెంలో గడిపారు. అడవి ప్రాంతంలో సరిగా లేని రవాణా సౌకర్యం కారణంగా ప్రత్యేక వాహనాల ద్వారా దాదాపు నాలుగు గంటల పాటు అధికారులు పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రయాణించి పాలుట్ల చేరుకున్నారు. కనీసం సెల్ సిగ్నల్ కూడా లేని ప్రాంతం కావడంతో సంబంధం లేకుండా గిరిజనుల మధ్య అధికారులు మంత్రి రెండు రోజులు గడిపారు. గతంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. నారుతడికల, పొన్నలబయలు, పాలుట్ల గూడెంలలో ఆయన పర్యటించారు. ఆదివారం ఉదయం నుంచి గిరిజనులతో మమేకమైన మంత్రి సురేష్ వారి సమస్యలను తెలుసుకుంటూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం 25 మంది చెంచులకు ఐటిడిఎ ద్వారా గొర్రెలు మేకల పెంపకం కోసం 2.75 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. అరుహులైన వారికి రేషన్ కార్డులు పంపిణీ, ఉపాధి హామీ పథకంలో పనులు చేసుకునేందుకు 150 రోజులు పాటు పరిధిలో కల్పిస్తూ కొందరికి జాబ్ కార్డులు పంపిణీ చేశారు. పాలుట్ల గిరిజన గూడెంకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. గూడెంలో ఎక్కువమంది ఇళ్ల నిర్మాణం కోసం మంత్రికి విన్నవించుకోగా ఇంటి స్థల పట్టాలు లేని కారణంగా ఇల్లు మంజూరు కాలేదని అధికారుల ద్వారా మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలు పెండింగ్లో ఉన్నాయని తెలుసుకున్న మంత్రి ఈ విషయాన్ని సబ్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ ద్వారామాట్లాడి తక్షణమే ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గూడెంలో అంతర్గత రహదారుల అభివృద్ధి కోసం కొన్నింటిని గ్రావెల్ రోడ్లు మరికొన్ని సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి పరుస్తామని మంత్రి వారితో చెప్పారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కూడా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గిరిజన అభివృద్ధికి అటవీ అధికారుల ఆంక్షలు అడ్డంకిగా ఉన్నాయని, కొన్ని విషయాల్లో మానవతా దృక్పథంతో కొన్నింటికి అటవీ శాఖ అధికారులు కూడా సహకరించాలని ఆయన కోరారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసమే ప్రత్యేకంగా రెండు రోజులు పాటు మీతో గడిపేందుకు వచ్చామని, గిరిజన అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను మంత్రి వారికి వివరించారు. గూడెంలో గిరిజనులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. రెండు రోజులపాటు అధికారులకు, పార్టీ నాయకులకు గూడెంలోని గిరిజనులకు మంత్రి సురేష్ భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

దామర్ల చెరువులో రెచ్చిపోయిన మట్టి మాఫియా

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం హనుమంతరాయునిపల్లి గ్రామ సమీపంలోని దామర్ల చెరువులో మట్టి మాఫియా రెచ్చిపోయి అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు రెండు జెసిబిల సహాయంతో 10 ట్రాక్టర్లను పెట్టి మట్టిని తరలిస్తున్నారు. ఆదివారం కావడంతో మట్టి మాఫియాకు ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. గత కొద్ది రోజులుగా ప్రభుత్వ అధికారులకు సెలవు ఉన్న రోజే మట్టి మాఫియా రెచ్చిపోయి మట్టి తరలిస్తున్నారు. ట్రాక్టర్ 500 రూపాయలు నుంచి 600 రూపాయల వరకు అమ్ముకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

నేటి నుంచి లెప్రసీ సర్వే ప్రారంభం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో నేడు అనగా సోమవారం 26 తేదీనుంచి జూలై నెల 16వ తేదీ వరకు లెప్రసీపై ఇంటింటా సర్వే జరుగుతుందని వైద్యాధికారి ఎస్పీ బాలయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆశ ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్య కర్తలు ఇంటింటికి వచ్చి లెప్రసీ లక్షణాలున్నట్లయితే వారికి తెలియజేయాలని ఒకవేళ ఉన్నట్లయితే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని కోరారు లెప్రసీ లక్షణాలు శరీరంపై రాగి రంగు గల స్పర్శ లేని మచ్చలు పొడలు ఉన్నట్లయితే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని వారు కోరారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. బాపట్ల పోలీస్ శాఖ సౌజన్యంతో వి.ఆర్. క్రియేషన్స్ సమర్పణలో రూపుదిద్దుకుంటున్న సైబర్ క్రైమ్ షార్ట్ ఫిల్మ్‌ను ఆదివారం క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరలపట్ల అవగాహనకు లఘు చిత్రాలు దోహదపడతాయని దేశావ్యాప్తంగా సైబర్ నేరాలు విపరీతంగా జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవటం వలన నేరాల భారీన పడకుండా ఉంటారన్నారు. ఏటీఎం కార్డులు, ఫోన్‌యాప్స్, ఆన్లైన్ యాప్స్‌ల ద్వారా చాలా మంది మోసపోతున్నారని తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి బ్యాంక్ లావాదేవీల వివరాలు ఎవరికి చెప్పకుండా జాగ్రత వహించాలన్నారు. జాబ్స్ ఇస్తామని, లోన్స్ ఇస్తామని ఫోన్లు చేసిన, ఫోన్లకు ఎటువంటి లింక్‌లు పంపినా నమ్మవద్దని ఈ విషయాలపై అందరు అవగాహన కలిగి ఉండాలన్నారు. పట్టణ సీఐ పి.క్రిష్ణయ్య మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలపై సైబర్ నేరగాళ్లు పట్ల అవగహన కార్యక్రమాలు చేసి సహకరిస్తున్న వి. ఆర్. క్రియేషన్స్ డైరెక్టర్ కె.చంద్ర శేఖర్, టీం సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం సైబర్ క్రైమ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇటువంటి సందేశాత్మక లఘుచిత్రాలను అందించే విషయంలో వి.ఆర్. క్రియేషన్స్ ఎప్పుడు ముందు ఉంటుందని త్వరలో షార్ట్ ఫిల్మ్ విడుదల చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై సుధాకర్, పట్టణ పోలీస్ శాఖ సిబ్బంది, వి.ఆర్. క్రియేషన్ సభ్యులు వెంకు, భ్రమర, శ్రీ హరి, శివశంకర్, కృష్ణ, కిషోర్, రమణ పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - చీరాల : పట్టణంలో శ్రీ గౌతమి డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ సీ అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కొత్తపేట రోడ్డులోని గౌతమి కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళా కార్యక్రమాలనికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా చీరాల చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వెయ్యికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ 27 కంపెనీలు ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ఆర్డీవో సరోజని ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో విద్యావంతులు ఎక్కువగా ఉండటం వారికి తగినన్ని ఉద్యోగులు లేకపోవడమే నిరుద్యోగ సమస్యకు కారణమన్నారు. అయితే ఇటువంటి జాబ్ మేళా కార్యక్రమాలు గ్రామీణ, చిన్నతరహా పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఉద్యోగం చిన్నది, పెద్దది అని చూడకుండా అవకాశం వచ్చిన దానికి అందిపుచ్చుకోవాలన్నారు. భవిష్యత్‌లో కూడా గౌతమి కళాశాల ఆధ్వర్యంలో ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టేలా యాజమాన్యం కూడా ముందుడుగు వేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎంసీహెచ్.వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ సీ డైరెక్టర్ శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్లు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర - యద్దనపూడి : తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఇరువురు కలిసి దర్శించుకున్నారు, నియోజవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో కలిసిమెలిసి జీవించాలని వెంకటేశ్వర స్వామి నీ ప్రార్థించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రీకాంత్ (మున్న), సిద్ధు, బెల్లంకొండ శ్రీనివాసరావు, హర్ష, ఈదల అనిల్, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా నాంచారమ్మతల్లి కొలుపులు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలం దమ్మనవారిపాలెం గ్రామంలో గ్రామ దేవత నాంచారమ్మ తల్లి కొలుపులు ఆఖరి రోజు ఆదివారం వైభవంగా జరిగింది. భక్తులు ఆలయంలో రాశి పొంగల్లు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు పెట్టారు.భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని ఈ ఏడాది పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకొన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన జాతర కార్యక్రమాన్ని గ్రామస్తులు వీక్షించారు.

దూరవిద్య ద్వారా వ్యవసాయ పరిజ్ఞాన కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర - బాపట్ల : ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం దూరవిద్య ద్వారా వ్యవసాయ పరిజ్ఞాన సర్టిఫికెట్ కోర్సులకు రైతులు, మహిళలు యువత దరఖాస్తు చేసుకోవచ్చని బాపట్ల ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎంసి ఓబయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల ద్వారా యువతీ యువకులకు సేంద్రీయ వ్యవసాయం,మిద్దె తోటల పెంపకం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగులు పెంపకంపై జూలై నుండి 8 వారాలపాటు కోర్సులు నిర్వహిస్తారన్నారు. ఆసక్తి గల వారు రూ.1500 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8008788776, 9989623808 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

అఖండ సాయి నామ సప్తాహం ప్రారంభం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానంలో పూజ్య గురుదేవులు శ్రీ శ్యాం చరణ్ బాబా గారి దివ్య ఆశీస్సులతో గత 35 సంవత్సరముల నుండి జరుగుచున్న అఖండ సాయి నామ సప్తాహం ఆదివారం ప్రారంభమైంది. ఉదయం బాబాకు కాకడా హారతి, అభిషేకములు నిర్వహించారు. తొలుత సానికొమ్ము రంగనాయకులురెడ్డి, పద్మావతి దంపతులచే అఖండ జ్యోతి వెలిగించి పూజా కార్యక్రమాలు మొదలుపెట్టారు. ధనేకుల తిరుమలరావు, తిరుపాలమ్మ మరియు ధనికుల నేతాజీ నాగలక్ష్మి దంపతులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు.